



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

బుధవారం 16 జులై 2025 పేజీలు 8


## పేదలకు వరం

# తల్లికి వందనం



**సీఎం చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం**

- **పశ్చిమలో సుపరిపాలనలో తొలి అడుగులో మంత్రి ఎన్.ఎమ్.డి ఫరూఖ్, ఎంపీ కేశినేని చిన్ని**

**విజయవాడ బ్యూరో, జులై 15, మేజర్ న్యూస్ :** పరిపాలన దక్షుడైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యపడుతుంది. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతో ప్రజలందరూ సంతోషంగా వున్నారు. రాష్ట్రంలోని విద్యార్థులు ఎలాంటి ఇబ్బంది లేకుండా చదువుకోవాలనే ఉద్దేశ్యంతోనే సీఎం చంద్రబాబు నాయుడు తల్లికి వందనం పథకం అమలు చేస్తున్నారు. ఈ పథకం పేదలకు వరం లాంటిదని రాష్ట్ర న్యాయ, మైనార్టీ వెల్ఫేర్ శాఖ మంత్రి ఎన్.ఎమ్.డి పరూఖ్, ఎంపీ కేశినేని శివనాథ్ పేర్కొన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో 54వ, 55వ డివిజన్లలో మంత్రి పరూఖ్, ఎంపీ కేశినేని శివనాథ్ సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని నియోజవర్గ అబ్జర్వర్ చిట్టాబత్తుని శ్రీనివాసరావు, రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఫతావుల్లా, రాష్ట్ర నాయకులు గన్నె ప్రసాద్ లతో కలిసి మంగళవారం నిర్వహించారు. ముందుగా పంజా సెంటర్ వద్ద వున్న దర్గాలో మిగతా 2లో...



నదుల అనుసంధాన ప్రక్రియ ఆలోచనకు

## ఆద్యుడు కేఎల్ రావు

**ఆయన అడుగుజాడల్లోనే ముఖ్యమంత్రి చంద్రబాబు**

**కే.ఎల్ రావు జయంతి సభలో మంత్రి నిమ్మల రామానాయుడు**

**విజయవాడ బ్యూరో, జులై 15, మేజర్ న్యూస్ :** నదుల అనుసంధాన ప్రక్రియ ద్వారానే ఆధునిక భారతదేశ అభివృద్ధి సాధ్యమని 50 ఏళ్ల క్రితమే చెప్పిన గొప్ప దార్శనికుడు, ప్రఖ్యాత ఇంజనీర్ కే.ఎల్ రావు అని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు కొనియాడారు. విజయవాడలో మంగళవారం జరిగిన డాక్టర్ కె.ఎల్. రావు 124 వ జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. విజయవాడ దుర్గా ఘాట్ లోని ఇరిగేషన్ మోడల్ గెస్ట్ హౌస్ దగ్గర ఉన్న కే ఎల్ రావు విగ్రహానికి మంత్రి పూలమాల వేసి నివాళులర్పించారు. దేశ ఇరిగేషన్ రంగానికి కె.ఎల్. రావు చేసిన సేవలు అమూల్యం. అజరామరం అని ప్రశంసించారు. శ్రీశైలం, నాగార్జునసాగర్, హిరాకుడ్ వంటి అనేక బహుళార్థక సాధక ప్రాజెక్టుల రూపకల్పనలో కె.ఎల్ రావు పోషించిన పాత్ర ప్రధానమైనది ప్రముఖమైనది అని నిమ్మల గుర్తు చేశారు. నీరు ఉంటేనే నివాసాలు సాధ్యమని, నీరుంటేనే పంటలు 2



## మీ మార్గదర్శమే మేలిమి బంగారం

**245 బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్న మహానగర్ లయన్స్‌క్లబ్**

**180 కుటుంబాలను దత్తత తీసుకున్న అమ్మా అసోసియేషన్**

**ఇదే స్ఫూర్తితో మరింత మంది మార్గదర్శులుగా ముందుకురావాలి**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, జులై 15, మేజర్ న్యూస్ :** సమాజాన్ని పేదరికం నుంచి దూరం చేయాలనే గొప్ప లక్ష్యంతో ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా ప్రారంభించిన పీ4 విధానంలో మేము సైతం భాగమవుతామంటూ విజయవాడ మహానగర్ లయన్స్ క్లబ్, ఆంధ్రా మోటార్ మర్చంట్స్ అసోసియేషన్ (అమ్మా)లు ముందుకు రావడం అభినందనీయమని.. ఈ సంస్థలను స్ఫూర్తిగా మిగతా 2లో...

## మా సహనాన్ని చేతకానితనంగా తీసుకోవద్దు



- కుటుంబాల మధ్య చిచ్చు పెట్టాలనుకుంటే ఉపేక్షించం.
- ఐదేళ్లు అరాచకాలకు పాల్పడి ఇప్పుడు కులాల మధ్య కుంపట్లకు ప్లాన్.
- అవినీతి ఆరోపణలు నిరూపించకపోతే చట్ట ప్రకారం చర్యలు తప్పవు.
- బీసీ కార్డు వాడుకుని రాష్ట్రంలో అల్లర్లకు ప్లాన్ చేయడం సిగ్గుచేటు
- మంత్రి కొల్లు రవీంద్ర

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** తనపట్ల, తమ కుటుంబం పట్ల ఇష్టా రీతిగా మాట్లాడితే ఎవర్ని ఊరుకునేది లేదని, ఉపేక్షిం చేది లేదని రాష్ట్ర గనులు భూగర్భ, మైనింగ్, ఎక్సైజ్ శాఖ మంత్రి రవీంద్ర అన్నారు. వైసీపీ నేత పేర్ని నాని మాట్లాడే ముందు ఆలోచించి మాట్లాడాలని రవీంద్ర హెచ్చరించారు. మచిలీపట్నం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో మీ డియాతో మాట్లాడుతూ పేర్ని నాని వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాతల కాలం నుండి తమకు వారసత్వంగా వచ్చిన వ్యాపారాలను, ఆస్తులను, అవినీతి సంపా దన అని చెప్పడం హాస్యాస్ప దమన్నారు. తమ తాత ముత్తాతల నుండి ఉన్న ఆస్తు ల్ని చూపించి, తాను అవినీతి సొమ్ము కూడబెట్టుకున్నానని చెప్పడంపై మండిపడ్డారు. ఐదారు దశాబ్దాల క్రితమే వందలాది మందికి మా నాన్న ఉపాధి కల్పించారని రవీంద్ర తెలిపారు. వారి కష్టార్జితంతో ఎంతో మందికి ఉపాధి కల్పించిన చరిత్ర తమ కుటుంబానిదన్నారు. తాను ఇసుకలో దోపిడీ చేశానని చెబుతున్న పేర్ని నాని రామాలయంలో ప్రమాణం చేయడానికి సిద్ధమా? అని ప్రశ్నించారు. మా నాన్న రాసిన వీలునామా ప్రకారం ఆస్తులు పంచుకున్నాం. దాన్ని కూడా రాద్ధాంతం సృష్టించి కుటుంబాల మధ్య గొడవలు సృష్టిం చేందుకు ప్రయత్నించడం సిగ్గుచేటు. మిగతా 2లో...

(మొదటిపేజీ తరువాయి)

## మా సహనాన్ని చేతకానితనంగా తీసుకోవద్దు

లంకిశెట్టి భూములకు 2016లో రిజిస్ట్రేషన్ చేయించి రూపాయికి మూడు రూపాయలు కట్టించింది మీరు కాదా? అని అన్నారు. ఇళ్లు కట్టుకోవాల నుకున్నవారికి పర్మిషన్లు ఇవ్వడానికి కూడా డబ్బులు డిమాండ్ చేసిన నాని కూడా ఇలా మాట్లాడడం హాస్యాస్పదమన్నారు. రాజారత్నపురం ప్రాంతంలో మా నాన్న, తాత భూములు సేకరించి అక్కడ రైస్ మిల్లు ఏర్పాటు చేశామ న్నారు. చెరువుల కారణంగా ఇబ్బంది ఎదురైతే వాటిని ఐస్ ఫ్యాక్టరీగా మార్చారు. వాటిని మా అన్న, వారి కుమారులు నడుపుతున్నారన్నారు. దాన్ని కూడా రాద్ధాంతం చేయాలని ప్రయత్నించడం పేర్ని నాని మనస్తత్వానికి నిదర్శనమన్నారు. కుటుంబాల మధ్య చిచ్చు పెట్టడమే లక్ష్యంగా వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదన్నారు. తన కుటుంబం గురించి మర్యాదగా మాట్లాడినపుడు తాను మర్యాదగా వ్యవహరిస్తాన న్నారు. తేడాగా మాట్లాడితే నాలుక చీరేస్తాం. తాను సంపాదించే ప్రతి రూపాయికి, ఖర్చు చేసే ప్రతి పైసాకు లెక్క ఉందన్నారు.తాను అవినీతి చేస్తున్నాన ని మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు.సివిల్ సప్లైస్ మినిస్టర్‌గా ఉన్న కొడాలి నానిని అడ్డం పెట్టుకుని, రవాణా శాఖ మంత్రిగా రేషన్ వాహనాల కొనుగోలులో కమిషన్లు దండుకోవడం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. బీసీ మహిళ పేరుతో రాజకీయం చేస్తున్న నాని, దుట్టా రామచంద్రరావు కుమార్తెను జెడ్పీ ఛైర్మన్ చేయడానికి ప్రయత్నించడం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు.మీపై నమ్మకం లేక గుడ్లవల్లేరు నుండి హారికను గెలిపించి ఛైర్మన్ చేయడం నిజం కాదా? అని అన్నారు. వైసిపి అరాచక పాలన కారణంగా 151 సీట్ల నుండి 11 సీట్లకు పరిమితం చేశారన్నారు. ఇలాగే వ్యవహరిస్తే జీరో చేయడం తథ్యమన్నారు. ప్రజలకు జవాబుదారీగా, ప్రజాస్వామ్య బద్ధంగా నడుచుకుంటున్నామన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించి ప్రజాస్వామ్యబద్ధంగా నడుచుకుంటున్నామన్నారు. అక్రమ కేసు పెట్టినా, ఇంటిపైకి పోలీసుల్ని పంపించినా మౌనంగా ఉన్నామంటే అది కేవలం తమ సంస్కారమన్నారు. మా మావయ్యను కోల్పోయాం. ఆనాడు వైసిపి దుర్మార్గాలు, అక్రమ కేసుల కారణంగా మానసికంగా కృంగిపోయి మాకు దూరమయ్యారన్నారు. కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో కేసుల విచారణ చట్టబద్ధంగా జరుగుతోందే తప్ప ఎక్కడా తాము అడ్డగోలుగా వ్యవహరించలేదన్నారు. పోతేపల్లిలో గౌడ సోదరులను కొట్టినపుడు బీసీ కార్డు ఏమైంది? సుల్తానగరంలో అక్రమ కేసులు పెట్టింది బీసీలపై కాదా? బీసీ ద్రోహులు బీసీల గురించి మాట్లాడుతుంటే ప్రజలు నవ్వుకుంటున్నా రన్నారు. దేశంలో ఇంత విచ్చలవిడితనం ఏ రాజకీయ పార్టీలో కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ పార్టీ నాయకుల్ని మేము అదుపు చేస్తున్నాం కాబట్టే వైసీపీ నాయకులు విర్రవీగుతున్నారన్నారు. ఇలాంటి అరాచక శక్తుల్ని రాష్ట్రం నుండి తరిమి కొట్టాలి. అరాచకాన్ని, దాడుల్ని, హత్యల్ని ప్రోత్సహించే వారిని ప్రోత్సహించడమంటే మన భవిష్యత్ తరాలను నాశనం చేసుకోవడమేనని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు గొర్రెపాటి గోపీచంద్, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కుంచె నాని, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ పల్లపాటి సుబ్రమణ్యం, ఇలియాస్ పాషా, టీడీపీ కార్పొరేటర్ సమత కీర్తి, పద్మ, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## సరోజాదేవి మృతికి ఎంఎల్ఏ మండలి సంతాపం



(ఫైల్ ఫోటో)

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** దక్షిణ భారత సినీ పరిశ్రమ లో ధ్రువతారగా వెలిగిన ప్రముఖ సినీ నటి పద్మవిభూషణ్ బి.సరోజాదేవి మరణం పట్ల అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సంతాపం తెలిపారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో మాట్లాడుతూ బెంగుళూరులో తెలుగు విజ్ఞాన సమితి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో శ్రీకృష్ణదేవరాయ పురస్కారాన్ని సరోజాదేవికి అందించే అవకాశం కలిగిందని నాటి జ్ఞాపకాలను మననం చేసుకున్నారు.ఆమె మరణ వార్త బాధించిందన్నారు. ఆమెకు ఆత్మశాంతి కలగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఆమె మృతి పట్ల ప్రగాఢ సంతాపం, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు

## పంట కాలవలో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వేకనూరు గ్రామం వద్ద అవనిగడ్డ నాగాయలంక ప్రధాన పంట కాలవలో గుర్తుతెలియని మృత దేహం లభ్యమైనట్లు అవనిగడ్డ ఎస్ఐ శ్రీనివాస్ మంగళవారం తెలిపారు. మృతుని వంటిపై ఉన్న షర్టు పైన టైలర్ లేబుల్ పామర్రు కు చెందిన సుప్రియ టైలర్స్ చెందినదిగా ఉండడంతో మృతుడు కృష్ణాజిల్లా పామర్రు సమీప వాసిగా భావిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడు వంటిపై లైట్ కలర్ సార్ట షర్టు పచ్చ రంగు ప్యాంటు ధరించి ఉన్నాడు అన్నారు ఆచూకీ తెలిసినవారు అవనిగడ్డ సీఐ 9440796466 గాని అవనిగడ్డ ఎస్సై 9440796467 ను సంప్రదించాలి అన్నారు.

# పేదలకు వరం తల్లికి వందనం

(మొదటిపేజీ తరువాయి)

మంత్రి ఫరూఖ్, ఎంపీ కేశినేని శివనాథ్ ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి, కూటమి ప్రభుత్వం ఏడాది పాలన లో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ తల్లికి వందనం పథకం ద్వారా మైనార్టీలకు ఎక్కువగా లబ్ది చేకూరిందన్నారు. ఇంట్లో ఎంత మంది విద్యార్థులు చదువుకుంటుంటే ఒక్కొక్కరికి రూ.15వేలు చొప్పు ఇవ్వటంతో రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు ఆనందంగా వున్నారన్నారు. ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు నా యకత్వంలో ముస్లిం సోదరులు చాలా ఆనందంగా వున్నారని తెలిపారు. తల్లి వందనం పథకం అమలు చేసినందుకు సీఎం చంద్రబాబు కి మైనార్టీ సమాజం ధన్యవాదాలు తెలుపుతుందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చే నాలుగేళ్లలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంతో పాటు అభివృద్ధి లక్ష్యాలను ఏ విధంగా సాధించాలనే అంశం పై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ఎన్టీఆర్ భరోసా పథకం కింద వృద్ధులు, వితంతువులకు రూ.4 వేలు, దివ్యాంగులు, కుష్టు రోగులకు రూ.6 వేలు, కిడ్నీ, కాలేయం, తలసీమియా బాధితులకు రూ.10 వేలు, పూర్తి వైకల్యం ఉన్న వారికి రూ.15 వేలు చొప్పున ప్రతి నెలా తమ ప్రభుత్వం మంజూరు చేస్తుందని ఎంపీ పేర్కొన్నారు. దీపం పథకం ద్వారా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు ఎంపీ స్పష్టం చేశారు. ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను ప్రభుత్వం వేగవంతం చేసిందని ఎంపీ తెలిపారు. అనంతరం మంత్రి ఫరూఖ్ మాట్లాడు తూ సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్ తో కలిసి పాల్గొనటం ఆనందంగా వుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి ప్రజలందరూ బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. ముస్లిం సామాజిక వర్గానికి ఎంతగానో ఉపయోగపడే విధంగా తల్లికి వందనం పథకం అమలు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 42 లక్షల మందికి మాత్రమే అమ్మఒడి పథకం అందిస్తే...ఎన్డీయే కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకం 67 లక్షల మందికి అందించిందన్నారు. పేదలకు వరంగా మారిన తల్లికి వందనంతో ఎంతో మంది తల్లిదండ్రులు వారి పిల్లలను చదివిస్తున్నారన్నారు. అలాగే మంత్రి నారా లోకేష్ చొరవతో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం ఇంటర్ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా వుందన్నారు. ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అమల్లోకి రానుందని తెలిపారు.

**మంత్రి ఫరూఖ్ ను సన్మానించిన ఎంపి కేశినేని శివనాథ్**

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం అనంతరం గణపతి రోడ్ లో గల ఎంపి కేశినేని శివనాథ్ క్యాంపు కార్యాలయానికి మంత్రి ఫరూఖ్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మంత్రి ఫరూఖ్ ను సత్కరించి జ్ఞాపికను బహుకరించారు. ఈ కార్యక్రమంలో 54వ డివిజన్ అధ్యక్షుడు హాజీజ్, 55వ డివిజన్ అధ్యక్షుడు జాహీద్, కార్పొరేటర్లు మైలవరపు దుర్గారావు, హర్షద్, తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ,రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎస్.ఎమ్.ఫైజాన్, పశ్చిమ నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు సుఖాసి సరిత, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు ఆర్.మాధవ, నియోజవకర్గ బిసి సెల్ అధ్యక్షుడు నమ్మి భాను ప్రకాష్ యాదవ్, జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు సొలంకి రాజు, క్లస్టర్ ఇన్చార్జ్ ధనేకుల సుబ్బారావు,ఎ.ఎమ్.సి డైరెక్టర్ మైలపల్లి రాజు, టిడిపి నాయకులు, పేటేటి రాజమోహన్, పీతా బుజ్జి, పట్నాల హరిబాబు, వడ్డాదినరేష్, భవానీ శంకర్, సలీమ్, తాజుద్దీన్, వరలక్ష్మీ, టిడిపి సీనియర్ మహిళా నాయకురాలు బంకా నాగమణి, సీనియర్ నాయకులు మరుపిల్ల తిరుమలేష్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# మీ మార్గదర్శమే మేలిమి బంగారం


(మొదటిపేజీ తరువాయి)

తీసుకొని మరింత మంది మార్గదర్శులుగా ముందుకురావాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. పీ4 విధానం కింద బంగారు కుటుంబాలను దత్తత తీసుకొని ఆ కుటుంబాల అభివృద్ధికి మార్గదర్శిగా వ్యవహరిస్తామని.. సుసంపన్న, ఆరోగ్య, ఆనంద ఆంధ్ర సాకారానికి కృషిచేస్తామంటూ ప్రతిజ్ఞ పత్రాలను విజయవాడ మహానగర్ లయన్స్ క్లబ్, ఆంధ్రా మోటార్ మర్చంట్స్ అసోసియేషన్ ప్రతినిధులు మంగళవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా ఎప్పుడూ లేని విధంగా శూన్య పేదరికం లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పీ4 విధానాన్ని తీసుకొచ్చిందని,. బంగారు కుటుంబాలకు బాసటగా నిలిచేందుకు ముందుకు రావాలని ఇచ్చిన పిలుపునకు చాలామంది వ్యక్తులు, సంస్థలు స్పందించి ముందుకురావడం సంతోషాన్నిస్తోందన్నారు. సమాజం మనకెంతో ఇచ్చింది.. తిరిగి మనం సమాజానికి ఏదో ఒకటి చేయాలనే సంకల్పంతో ఇప్పటికే దాదాపు 1,500 మంది మార్గదర్శులుగా నమోదయ్యారన్నారు. బంగారు కుటుంబాల అవసరాలకు అనుగుణంగా పిల్లలకు నాణ్యమైన విద్య, నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాలు, వైద్య సేవలు తదితరాలకు మార్గదర్శులు మద్దతునిస్తారన్నారు. పీ4 విధానం అమల్లో జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విజయవాడ మహానగర్ లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ వక్కలగడ్డ భాస్కరరావు, జోన్ ఛైర్‌పర్సన్ ఎన్‌వీ గుప్తా, కార్యదర్శి ఎల్.నాగబెనర్జీ, పాస్ట్ ప్రెసిడెంట్స్ ఐ.లక్ష్మణరావు, కందుల నాగేశ్వరరావు, అదేవిధంగా ఆంధ్రా మోటార్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు గారపాటి సతీష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి సుంకర చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు దోనేపూడి దుర్గాప్రసాద్, జీవీ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# నదుల అనుసంధాన ప్రక్రియ ఆలోచనకు ఆద్యుడు కేఎల్ రావు

(మొదటిపేజీ తరువాయి)

పండి సిరిసంపదలు సిద్ధిస్తాయని నమ్మిన గొప్ప దేశభక్తుడు డాక్టర్ కే ఎల్ రావని మంత్రి పేర్కొన్నారు. ఆనకట్టలు అంటే ఆధునిక దేవాలయాలని, ఆర్థిక అభివృద్ధికి సాధనాలనే నానుడి ఆయన కాలంలోనే వచ్చిందన్నారు. ఆయన ఆలంబన, ముందుచూపు, ఆయన స్ఫూర్తినే మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందిపుచ్చుకున్నారన్నారు. పోలవరం ప్రాజెక్టు 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేసి అటు ఉత్తరాంధ్రకు ఇటు రాయలసీమకు నిరందించాల నే కృత నిశ్చయంతో కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. 2014-19 తెదేపా హయాంలో పోలవరం ప్రాజెక్టు 72 శాతం పూర్తి చేస్తే 2019 లో వచ్చిన వైకాపా ప్రభుత్వం రెండు శాతం పనులు కూడా చేయకుండా గాలికి వదిలేసిందని నిమ్మల విమర్శించారు. అలాగే ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం నదుల అనుసంధానంలో భాగంగా పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా 1300 కోట్ల రూపాయలు వెచ్చించి గోదారమ్మను కృష్ణమ్మతో కలిపిన ఘనత చంద్రబాబు నాయుడుదేనని నిమ్మల అభివర్ణించారు. నదుల అనుసంధాన ప్రక్రియకు బీజం వేసింది ఆనాడు కేఎల్ రావు అయితే దానిని ఆచరించి అమ లు చేసి చూపిన ఘనత చంద్రబాబు నాయుడిదే అనడంలో ఎట్టి సందేహము లేదన్నారు. 1300 కోట్ల ఖర్చుతో 50 వేల కోట్ల సంపదను ఆనాటి మన టిడిపి ప్రభుత్వం అందించిందని నిమ్మల స్పష్టం చేశారు. అలాగే గోదావరి నది ద్వారా ఏటా సముద్రంలో పోతున్న 3000 టీఎంసీల నీటిని ఒడిసి పట్టి అందులో 200 టీఎంసీల నీటిని రాయలసీమకు పంపడం ద్వారా రాయలసీమ కూడా సస్యశ్యామలం అవుతుందని, రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు నీటిని ఇవ్వగలుగుతా మని రామానాయుడు స్పష్టం చేశారు. అలాగే ఇరిగేషన్ రంగం అంటే అన్న దాతలకు సేవ చేసే రంగమని, అలాంటి రంగంలో మనమందరం పనిచేయ టం ఎంతో గర్వకారణమని మంత్రి చెప్పారు. రాయలసీమ, కోస్తా ఆంధ్ర, ఉత్తరాంధ్ర ప్రాంతాల్లో నీటి వనరులకు, ప్రాజెక్టులకు, ఎత్తిపోతల పథకాలకు నాటి తెలుగుదేశం ప్రభుత్వం ఏమేం చేసింది, ఎంతెంత వ్యయం చేసింది, వాటి వల్ల వొణ గూరిన ప్రయోజనం ఏమిటి తదితర అంశాలను మంత్రి గణాంకాల తో సహా వివరించారు. అలాగే 2019-14 మధ్యకాలంలో విధ్వం



సకర జగన్ ప్రభుత్వం ఏ విధంగా నాశనం చేసింది, ప్రజలు ఎంత నష్టపోయా రు అనే అంశాలను కూడా మంత్రి సుస్పష్టంగా వివరించారు. కృష్ణా, గోదావరి అనుసంధానం ద్వారా 13 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరించివచ్చని చెప్పారు. పులిచింతలలో నీటి నిల్వలు గురించి కూటమి ప్రభుత్వం వచ్చాక ఏం చర్యలు తీసుకుంది, ఈరోజుకి కూడా 20 టీఎంసీల నీటిని నిల్వ ఉంచేట ట్టు, సమర్థ నీటి నిర్వహణ అంటే ఎలా ఉంటుందో నిమ్మల వివరించారు. సమర్థ నాయకుడు చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో గౌరవ ప్రధాని మోదీ ఆశీస్సులతో నీటిపారుదల ప్రాజెక్టులు అన్నిటిని అనతి కాలంలోనే పూర్తి చేసుకోగలుగుతామని నిమ్మల చెప్పారు. ఇలాంటి తరుణంలో ఇరిగేషన్ శాఖ అధికారులు, ఇంజనీర్లు అందరూ కూడా చిత్తశుద్ధితో శక్తి వంచన లేని కృషి చేసిన నాడే మన ప్రభుత్వ ఆశయం నెరవేరుతుంది. తద్వారా దివంగత దార్శనికుడు కే.ఎల్ రావుకు మనం సమర్పించే నిజమైన నివాళి అవుతుంది అని రామానాయుడు పేర్కొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమం లో పలువురు సీనియర్ ఇంజనీర్ల ఘనంగా సత్కరించారు మంత్రి నిమ్మల రామానాయుడు. ఈ కార్యక్రమంలో సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ల వెంకట గోపాల కృష్ణారావు, కృష్ణా తూర్పు డెల్టా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ దేవబోయిన వెంకటేశ్వర రావు, ఈఎన్సీ అడ్మిన్ శ్యాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## రేడియం స్టిక్కర్లతో ప్లాస్టిక్ డ్రమ్ములు ఏర్పాటు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు,ఆదేశాల మేరకు, అవనిగడ్డ డిఎస్పి టీ.విద్యశ్రీ సూచనల మేరకు, జిల్లా వ్యాప్తంగా రహదారి ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపడుతున్నారు కృష్ణా జిల్లా పోలీస్ యంత్రాంగం.అందులో భాగంగా ఘంటసాల పోలీస్ స్టేషన్ పరిధిలోని లంకపల్లి, జిలగలగండి మార్గమధ్యంలో వాహనదారుల యొక్క వేగాన్ని నియంత్రించేందుకు జిగ్జాగ్ పేట్రర్న్ లో రేడియం స్టిక్కర్స్ అతికించిన ప్లాస్టిక్ డ్రమ్ములను చల్లపల్లి ఇన్స్పెక్టర్ ఈశ్వర్ రావు, ఘంటసాల ఎస్ఐ ప్రతాపరెడ్డి సిబ్బంది తో కలిసి ఏర్పాటు చేయడం జరిగింది. మితిమీరిన వేగం వలన ప్రమాదాలు జరుగుతుండడంతో వాహన వేగాన్ని నియంత్రించి రాత్రి సమయాలలో కూడా స్పష్టంగా కనిపించే విధంగా రేడియం స్టిక్కర్ను డ్రమ్ములకు ఏర్పాటు చేయడం జరిగింది.

## రైతుల అంగీకారంతో వంతులు వారీగా కాలువలకు నీటి పంపకాలు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** రైతుల అంగీకారంతో వంతులు వారీగా కాలువలకు నీటి పంపకాలు డి సి ఎం ఎస్ చైర్మన్ బండి రామకృష్ణ మచిలీపట్నం నార్త్ మండలంలోని అరిసెపల్లి, బోర్రపోతు పాలెం, గొల్ల గూడెం, బుద్ధాల పాలెం, కొత్తపూడి, పోతిరెడ్డి పాలెం, పోతేపల్లి గ్రామాల రైతులు ఎదుర్కొంటున్న నీటి సమస్యల పరిష్కారం కోసం పంచాయతీల వారీగా పర్యటన చేయడం జరిగింది. నీటి సంఘాల అధ్యక్షులతో, నీటి సంఘాల సిబ్బందితో, రైతులతో పూర్తిగా చర్చించిన తర్వాత వంతుల వారీగా నీటి వినియోగం జరిగితే చివరి పొలం వరకు నీటిని అందించవచ్చని నిర్ణయించడం జరిగింది. సదర విషయమై డిసి మీటింగ్ లో వంతుల వారి విధానంలో భాగంగా రెండు రోజులు బుద్దాలపాలెం డ్రాప్ వరకు, మూడు రోజులు నందమూరి, జింజేరు, కానూరు పంచాయతీలకు మూడు రోజులు పంట పొలాలకునీటిని వినియోగించుకునే విధంగా తీర్మానం చేయడమైనది. ఈ కార్యక్రమంలోనీటి సంఘం అధ్యక్షుడు శయన శివయ్య కూటమి నాయకులు, గ్రామరైతులు, నీటి సంఘాల సభ్యులు, నీటి సంఘాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఆకతాయిల ఆగడాలకు చెక్ పెడుతున్న కృష్ణాజిల్లా పోలీసులు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** విద్యాలయాలకు చదువు కొరకే రావాలి గాని ఎదుటివారిని వారి చే ష్టలతో ఏడిపించడానికి, అల్లరి పెట్టడానికి కాదని ఒకవేళ అలా వేధింపులకు పాల్పడితే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు హెచ్చరించారు. మంగళవారం విద్యాలయాల వద్ద డ్రోన్ కెమెరాలతో సర్వేలెన్సు చేస్తున్న సమయంలో పెడన పోలీస్ స్టేషన్ పరిధిలోని జడ్పిహెచ్ స్కూల్ వద్ద అనుమానస్పదంగా తిరుగుతున్న ఇద్దరిని గుర్తించి వారికి పెడన ఎస్సై సత్యనారాయణ కౌన్సిలింగ్ నిర్వహించారు. తదుపరి లేడీ యాంప్తిల్ కళాశాల వద్ద 10 మంది, చైతన్య కళాశాల వద్ద నలుగురు యువకులను గుర్తించి వారికి మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు శక్తి టీం సిబ్బందితో కలిసి కౌన్సిలింగ్ నిర్వహించారు.ఎవరైనా ఇకపై అల్లరి చేష్టలకు పాల్పడి ఎదుటివారికి ఇబ్బంది కలిగేలా వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు.

## పామర్రు ఇంటింటికి సపరిపాలన- తొలి అడుగు కార్యక్రమం

**పామర్రు జూలై 15 మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచిన సందర్భంగా స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఆదేశాల మేరకు పామర్రు టౌన్ లో స్థానిక నాయకులు ఇంటింటికి సుపరిపాలన – తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. పామర్రు లోని 148, 149, 155, 156, 159 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పామర్రు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు పానుగంటి సందీప్, రామాంజనేయులు, దాలిపర్తి ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

# చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జల వనరుల శాఖ ఇంజనీర్లను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో వంట కాలువలకు సాగునీరు విడుదలపై జల వనరుల శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జలవనరుల శాఖ ఇంజనీర్లు రేఖాచిత్రపటం ద్వారా సాగునీరు విడుదలపై జిల్లా కలెక్టర్కు వివరించారు. రైవస్ కాలువకు 5200 క్యూసెక్కులు, బందరు కాలువకు 3000 క్యూసెక్కులు, ఏలూరు కాలువకు 1500 క్యూసెక్కులు సాగునీటిని విడుదల చేయడం జరిగిందన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చాలా చోట్ల రైతులు సాగునీరు అందడం లేదని, పంటలు ఎండిపోతున్నాయని ఆందోళన చేస్తున్నారని, వారి నుండి చాలా ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. వంటకాలువలకు అనుకున్నంతగా సాగునీరు విడుదల కాలేదని అంటున్నారన్నారు. రైతులకు ఎలాంటి సాగునీటి సమస్య లేకుండా చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలన్నారు. ప్రతిరోజు క్షేత్రస్థాయిలో ఇంజనీర్లతో సహా కింది స్థాయి సిబ్బంది లష్కర్లు అందరూ కూడా పంట కాలువల వెంబడి ముమ్మరంగా తిరగాలని ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు.తాను కూడా పర్యటించి వంటకాలవలు పరిస్థితిని పరిశీలిస్తానన్నారు.ఈ సమావేశంలో జల వనరుల శాఖ ఎస్ ఈ ఆర్ మోహన్ రావు, ఈఈ లు ఆంజనేయ ప్రసాదు, రవికిరణ్, పలువురు డి ఇ లు, ఏఈ లు పాల్గొన్నారు.

# పి 4 కార్యక్రమం అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలి






**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పేదరిక నిర్మూలన లక్ష్యంగా చేపట్టిన పి 4 కార్యక్రమం అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.మంగళవారం మధ్యాహ్నం ఆయన కలెక్టరేట్ లోని తన చాంబర్లో స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యసాధనలో భాగంగా పి 4 (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్ట్నర్షిప్) కార్యక్రమం అమలు పురోగతిపై నియోజకవర్గాల ప్రత్యేక అధికారులతో సమీక్షించారు. ఈ క్రమంలో అమరావతి రాష్ట్ర సచివాలయం నుంచి వచ్చిన ప్రణాళిక విభాగం అసిస్టెంట్ మేనేజర్ దుర్గాప్రసాద్ పి 4 కార్యక్రమ ముఖ్య లక్ష్యాలు, కీలక పనితీరు సూచికలు, జనాభా నిర్వహణ తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు వివరించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో పేదరిక నిర్మూలనలో పి 4 కార్యక్రమం కీలకంగా వ్యవహరించనున్నదని, పూర్తిస్థాయిలో అమలు అయ్యేలా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమానికి సంబంధించిన సమస్యలు, సలహాలు సూచనలు తెలియజేయాలని కోరారు. అర్హులైన పేద కుటుంబాలను గుర్తిం చడంతో పాటు వారిని దత్తత తీసుకునేందుకు మార్గదర్శిలను గుర్తించి ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలన్నారు.మార్గదర్శిలు బంగారు కుటుంబాలను ఎంచుకునే క్రమంలో ఆన్లైన్ పోర్టల్ లో కేవలం కుటుంబ యజమాని పేరు మాత్రమే కాకుండా కుటుంబంలోని సభ్యులందరి పేర్లు తదితర వివరాలు ప్రదర్శితమయ్యే విధంగా చూడాల్సిన అవసరం ఉందని, అదేవిధంగా ఒకే బంగారు కుటుంబాన్ని అవసరాల వారీగా ఎక్కువ మంది మార్గదర్శిలు ఎంచుకునే సౌలభ్యం ఉండాలని ప్రణాళిక విభాగం అసిస్టెంట్ మేనేజర్ కు సూచిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో మరిన్ని మార్పులు చేర్పులు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు జెడ్పి సీఈవో కన్నమనాయుడు, డ్వామా పీడీ ఎన్వీ శివ ప్రసాద్, డిపిఓ డాక్టర్ జే అరుణ, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ ఆర్ వెంకట్రావు, పశుసంవర్ధక శాఖ అధికారి చిన నరసింహులు, మార్కెటింగ్ ఎడి నిత్యానంద్, సిపిఓ ఎస్ భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

# పి 4 కార్యక్రమం అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు వివిధ రాయితీలను కల్పిస్తూ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని, అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను కోరారు. మంగళవారం నగరంలోని కలెక్టర్ వారి చాంబర్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక మండలి సమావేశం జరిగింది. సమావేశంలో అజెండా అంశాలు, పెండింగ్ దరఖాస్తుల పురోగతి, సమస్యలు తదితర అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలను అందిస్తోందని, కల్పిస్తున్న సౌకర్యాలు, రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పరిశ్రమలకు సంబంధించిన అన్ని అనుమతులను సింగిల్ విండో పద్ధతిలో తక్షణమే మంజూరు చేయడం జరుగుతుందన్నారు. నూతన పారిశ్రామిక విధానంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ పార్క్ పాలసీ విధానాన్ని ప్రోత్సహిస్తూ ఇటీవల కొత్త జీవో తీసుకొచ్చిందని, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రైవేట్ పార్క్ పాలసీ విధానాన్ని ఉపయోగించుకుంటూ బాపులపాడు మండలంలోని వేలూరు గ్రామంలో 40 ఎకరాలలో ఏర్పాటు చేసిన శ్రీ వేద ఇన్నోవేషన్ పార్క్ ప్రతినిధులను ఆయన ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.పరిశ్రమల రంగానికి సంబంధించిన 13 రకాల సేవలను మనమిత్ర-వాట్సాప్ ద్వారా పొందవచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. పరిశ్రమల ఏర్పాట్లలో మౌలిక వసతులకు సంబంధించి ఆయా డిపార్ట్మెంట్ల వద్దకు వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి నిబంధనల ప్రకారం వసతులు కల్పించాలని సూచించారు.జిల్లాలోని వివిధ వ్యాపార సంఘాలతో పాటు వారి కుటుంబ సభ్యులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, ఎంబీఏ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించిన వర్క్ షాప్ నిర్వహణకు చర్యలు తీసుకోవాలని జిల్లా పరిశ్రమల శాఖ అధికారికి సూచించారు. పోతేపల్లి జ్యువెలరీ పార్కులో తాగునీటి వసతికి పైప్ లైన్ ఉన్నప్పటికీ నీటి సరఫరా జరగడం లేదని పారిశ్రామికవేత్తలు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, తక్షణమే నీటి వసతి కల్పించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని నగర మున్సిపల్ కమిషనర్ కు సూచించారు.ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ ఆర్ వెంకట్రావు, ఎల్ డి ఎం రవీంద్రారెడ్డి, డిపిఓ జే అరుణ, నగరపాలకసంస్థ మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, ఏడి మార్కెటింగ్ ఎడి నిత్యానంద్, అగ్నిమాపక శాఖ అధికారి యేసురత్నం, విద్యుత్, ఏపీఐఐసీ, సీఆర్డీఏ తదితర శాఖల అధికారులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రీమియం చెల్లించేందుకు ముమ్మరంగా కృషి చేయాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలోని రైతులందరూ ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద ప్రీమియం చెల్లించేందుకు ముమ్మరంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం అమలుపై జిల్లా స్థాయి పర్యవేక్షణ సమావేశం సంబంధిత అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తే పంటలు నష్టపోకుండా రైతులు ఖరీఫ్ సీజన్లో ముందుగానే పంటల బీమా చేసుకోవడం చాలా ముఖ్యమన్నారు. గత సంవత్సరం బుడమేరు వరదల వలన జిల్లాలో చాలా పంటలు దెబ్బతిని రైతులు నష్టపోయారన్నారు. జిల్లాలో వరి పంటను గ్రామం ఒక బీమా యూనిట్ గా పసుపు పంటను జిల్లా ఒక బీమా యూనిటీగా దిగుబడి ఆధారంగా ప్రభుత్వం ప్రకటించిందన్నారు. జిల్లాలో టాటా ఏఐజి జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ వారు బీమా అమలు ఏజెన్సీగా ఉందన్నారు. వరి పంటకు ఎకరాకు 830 రూపాయలు, పసుపు పంటకు ఎకరాకు 1100 రూపాయలు బీమా ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందన్నారు. వరి పంటకు వచ్చే ఆగస్టు మాసం 15 వ తేదీ వరకు చివరి గడువు ఉందని, పసుపు పంటకు అయితే ఈనెల 31వ తేదీ వరకు మాత్రమే ప్రీమియం చెల్లింపు చివరి గడువు విధించబడిందన్నారు. జిల్లాలో పంట రుణాలు పొందుతున్న రైతులందరి నుండి పంట బీమా ప్రీమియం వసూలు చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పంట రుణాలు తీసుకోని రైతులను వ్యవసాయ శాఖ అధికారులు చైతన్యపరిచి బీమా ప్రీమియం చెల్లింపు జరిగేలా తగిన చొరవ చూపాలన్నారు. బ్యాంకులలో గాని, మీసేవ కేంద్రాల్లో గాని, జాతీయ పంట బీమా పోర్టల్ లో గాని, గ్రామ సచివాలయాల్లో గాని, తపాలా కార్యాలయాల్లో గాని బీమా ప్రీమియం చెల్లించవచ్చన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పై వ్యవసాయ శాఖ, టాటా బీమా కంపెనీ సంయుక్తంగా రూపొందించిన కరపత్రాలను, గోడపత్రాల స్టిక్కర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ ఏడి మణిధర్, ఎల్డిఎం రవీంద్రారెడ్డి, జిల్లా ఉద్యాన అధికారి జే జ్యోతి, జలవనరుల శాఖ ఎస్ ఈ ఆర్ మోహన్ రావు, గణాంక అధికారి పద్మజ, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త మంజువాణి, అభ్యుదయ రైతులు అశోక్ కుమార్, టాటా ఇన్సూరెన్స్ కంపెనీ మేనేజర్ సతీష్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## కురుమద్దాలిలో సుపరిపాలన - తొలి అడుగులో ఎమ్మెల్యే



పామర్రు జులై 15 మేజర్ న్యూస్ : పామర్రు మండల పరిధిలోని కురుమద్దాలి గ్రామంలో జరుగుతున్న సుపరిపాలన - తొలి అడుగు కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది పాలనలో గ్రామంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించడంతోపాటు, గ్రామంలో పలు అభివృద్ధి పనులను చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికే గ్రామంలో పలు సిసి రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేశామన్నారు. రానున్న కాలంలో అన్ని రోడ్లను సిసి రోడ్లుగా మార్చేందుకు అవసరమైన చర్యలు చేపట్టామన్నారు. ఈ గ్రామంలో గతంలో నిర్వహించిన పల్లెనిద్ర కార్యక్రమంలో ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యల పరిష్కారంలో ముందడుగు వేశామని, పరిష్కార దిశగా ఆ సమస్యలు ఉన్నాయన్నారు. అందులో కొన్ని సమస్యలు ఇప్పటికే పరిష్కరించడం జరిగిందని, మిగిలిన సమస్యలు త్వరలో పరిష్కారం అవుతాయని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు తమకు తాగునీటి సౌకర్యాన్ని మెరుగుపరచాలని కోరారు. దీనిపై స్పందిస్తూ జలజీవన్ మిషన్ పథకం కింద కృష్ణా నది నుండి తాగునీటిని సరఫరా చేసేందుకు ప్రణాళికలను సిద్ధం చేశామని, ఇప్పటికే ఈ విషయం పై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కేంద్ర ప్రభుత్వంతో చర్చించారన్నారు. త్వరలో ఈ పథకం మంజూరైన వెంటనే నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామానికి సురక్షితమైన తాగునీరు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరిగి ఈ ప్రభుత్వములు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించడంతోపాటు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజా తో పాటు పామర్రూ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ కొసరాజు వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి తాడిశెట్టి నరేష్, తెలుగుదేశం, జనసేన పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఓటర్ల జాబితా రూపొందించాలి



గన్నవరం, జూలై 15, మేజర్ న్యూస్ : భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కృష్ణాజిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ సూచనలతో మంగళవారం ఉదయం గన్నవరం తహశీల్దారు కార్యాలయంలో గన్నవరం నియోజకవర్గ ఇ.ఆర్.ఓ. టి.శివరామప్రసాద్ అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు సంబంధించి ఓటర్ల తాజా పరిస్థితి, పోలింగ్ బూత్ల వివరాలను తెలియ జేశారు. ఈ సందర్భంగా టి. శివరామప్రసాద్ మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలో నేటికీ నాలుగు మండలాల్లో 2,80,109 మంది ఓటర్లుగా నమోదయ్యారని, విజయవాడ రూరల్ మండలంలో 89,370 మంది, గన్నవరం మండలంలో 74,700 మంది, బాపులపాడు మండలంలో 72,120 మంది, ఉంగుటూరు మండలంలో 43,919 మంది ఓటర్లుగా నమోదయ్యారని గత సాధారణ ఎన్నికల నాటికి నియోజకవర్గంలో 306 పోలింగ్ స్టేషన్లు వుండగా రాజకీయ పార్టీల ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు బాపులపాడు మండలం, కాకులపాడు గ్రామం నుంచి విడగొట్టి రంగయ్యప్పా రావుపేట గ్రామానికి ప్రత్యేకంగా 240 నెంబరుతో కొత్తగా పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేశామని తెలియజేశారు. ప్రస్తుతం నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు సంబంధించి కొత్తగా 1200 ఓట్లు మించిన 20 పోలింగ్ స్టేషన్లు రెండుగా విభజించటానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని 12 పోలింగ్ స్టేషన్లను విశాలమైన భవనాల్లోకి మార్చటానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని నాలుగు పోలింగ్ స్టేషన్లు పేర్లు మార్చటానికి ప్రతిపాదించామని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో గన్నవరం నియోజకవర్గ టి.డి.పి. పోల్ మేనేజ్ మెంట్ కో-ఆర్డినేటర్ ఆళ్ళ వెంకట గోపాకృష్ణారావు మాట్లాడుతూ బాపులపాడు మండలం, వీరవల్లి గ్రామ శివారు గ్రామమైన నారాయణపురం గ్రామంలోని 400 ఓటర్లకు ప్రత్యేకంగా పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని, అట్లాగే విజయవాడ రూరల్ మండలం ప్రసాదంపాడులో ప్రస్తుతం 886 ఓట్లతో వున్న పోలింగ్ బూత్ 51కి సంబంధించిన ఓటర్లు రైల్వే ట్రాక్ అవతలి వైపున ఎక్కువమంది ఉన్నందున అక్కడే ప్రత్యేకంగా పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు చిమటా రవివర్మ (జనసేన), తంగిరాల శ్రీనివాసరావు (టి.డి.పి.), సి.హెచ్. వెంకటేశ్వరరావు (సి.పి.ఐ.), మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి బొడ్డపాటి రవికుమార్ గన్నవరం మండల తహశీల్దారు కె.వి.శివయ్య, ఎన్నికల డిప్యూటీ తహశీల్దారు కె.లక్ష్మీనాంచారమ్మ తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు మెరుగైన సేవలు అందించండి

**పెదపారుపూడి జూలై 15 మేజర్ న్యూస్ :** పెదపారుపూడి మండల పరిధిలోని యలమర్రు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంనకు నూతనంగా నియమితులైన పాలకవర్గ సభ్యులు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా గ్రామస్తులు వారిని ఘనంగా సత్కరించారు. సహకార సంఘం అధ్యక్షునిగా నాగుళ్ళ శ్రీనివాసరావు, సభ్యులుగా దావులూరి రామకృష్ణ, చిట్టిబొమ్మ శ్రీనివాసరావులు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారిని తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం పార్లమెంటరీ ఉపాధ్యక్షులు సూరపనేని వెంకట సత్యనారాయణ, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సుంకర వెంకట బుచ్చిబాబు, నీటి సంఘం అధ్యక్షులు చెరుకూరి రమేష్, కుదరవల్లి ఉమా తదితరులు పాల్గొని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ సహకార సంఘం ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించడం ద్వారా వారి మన్ననలు పొందాలని నూతన పాలకవర్గానికి సూచించారు. అలాగే రైతులకు సకాలంలో రుణాలు అందించడంతోపాటు ఎరువులు, పురుగుమందులు సరఫరా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహకార పరపతి సంఘం కార్యదర్శి గాయత్రి, పలువురు రైతులు పాల్గొన్నారు.

### సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా....



**పెదపారుపూడి జులై 15 మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా సుపరిపాలన - తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మండలంలోని వెంట్రప్రగడ గ్రామములో టిడిపి మండల శాఖ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రి చంద్రబాబు అందించే పథకాలను వివరించారు. తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా, దీపం పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చలసాని మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆగస్టు 15వ తేదీ నుండి రాష్ట్రంలో ఆర్టీసీ బస్సులలో ప్రతి మహిళకు ఉచిత బస్సు ప్రయాణానికి శ్రీకారం చుట్ట బోతున్నారన్నారు. మండల పరిధిలో ప్రజలు పార్టీలకతీతంగా అర్హత ఉండి ప్రభుత్వ పథకం అందనివారు తనను సంప్రదించి పొందవచ్చునని, ఇంటింటి ప్రచారంలో ప్రతి ఒక్కరకీ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో లీగల్ విభాగం మండల శాఖ అధ్యక్షుడు గొరిపర్తి రవికుమార్, ఆ పార్టీ గ్రామ అధ్యక్షుడు కూచిపూడి సుబ్బయ్య, వీరభద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

### చిల్లడొంకలో శిథిలమైన తూములను పరిశీలించిన గురుమూర్తి



**తోట్లవల్లూరు జులై 15 మేజర్ న్యూస్ :** తోట్లవల్లూరు గ్రామంలోని చిల్లడొంకలో బందరు కాలవ నుంచి పొలాలకు నీరు సరఫరా అయ్యే తూములు శిథిలావస్థకు చేరడంతో రాష్ట్ర గౌడ కార్పొరేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, నీటిపారుదల శాఖ ఏఈ నాగబాబు పలువురు రైతులతో కలసి మంగళవారం పరిశీలించారు. ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయడానికి చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా గురుమూర్తి రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తోట్లవల్లూరు గ్రామ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి వల్లూరు రాంబాబు, రైతులు గుత్త రాము, గొరిపర్తి ఏసు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు జర్నలిస్టు హెల్త్ స్కీమ్ పొడిగింపు

**విజయవాడ,మేజర్ న్యూస్ :** వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీమ్ 2025-26 ఆర్థిక సంవత్సరానికి పొడిగిస్తూ వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంగళవారం జీవో యం.యస్ నెం. 77 ను జారీ చేసినట్లు సమాచార పౌర సంబంధాల శాఖ, సంచాలకులు హిమాన్షు శుక్ల ఒక ప్రకటనలో తెలిపారు. కావున రాష్ట్ర వ్యాప్తంగా అక్రిడిటేషన్లు అమలులో ఉన్న వర్కింగ్ జర్నలిస్టులందరూ ఈ పథకం ప్రీమియం క్రింద రూ. 1250/- www.cfms.ap.gov.in వెబ్ సైట్ ద్వారా ఈ క్రింద తెలిపిన పద్దుకు చెల్లించి లబ్ది పొందవలసినదిగా సంచాలకులు తెలిపారు. Head of Account: 8342-00-120-01-03-001-001, DDO Code: 2703 0802 003 ప్రీమియం చెల్లించిన జర్నలిస్టులు ఒరిజినల్ చలానా, రెన్యూవల్ చేయించుకున్న రాష్ట్ర స్థాయి అక్రిడిటేషన్ జిరాక్స్ కాపీలను విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్, ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ లోని రెండవ ఫ్లోర్ లో ఉన్న సమాచార పౌర సంబంధాల శాఖ, సంచాలకుల కార్యాలయంలోనూ, జిల్లా స్థాయి జర్నలిస్టులు సంబంధిత జిల్లా కేంద్రాల్లోని సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో అందజేయాల్సిందిగా సంచాలకులు హిమాన్షు శుక్ల తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీం ప్రీమియం రూ. 2,500 కాగా ఇందులో జర్నలిస్టు వాటా రూ. 1,250, ప్రభుత్వం వాటా రూ. 1,250 అన్నారు. జర్నలిస్టు, భార్య/భర్త, పిల్లలు, జర్నలిస్టుపై ఆధారపడిన తల్లిదండ్రులకు ఈ స్కీమ్ వర్తిస్తుందన్నారు.

ఈ స్కీమ్ లో భాగంగా ప్రభుత్వం కార్పస్ ఫండ్ ను నిర్వహిస్తూ జర్నలిస్టుల వైద్య ఖర్చులను డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు విధి విధానాలను అనుసరించి చెల్లిస్తుందన్నారు. జర్నలిస్టు హెల్త్ స్కీమ్ ద్వారా జర్నలిస్టులు, వారిపై ఆధారపడ్డ కుటుంబ సభ్యులకు ఏదైనా అనారోగ్యం సంభవించిన ప్రతిసారి రూ. 2 లక్షల వరకు విలువ చేసే వైద్య సేవలు అందుతాయని, ఇలా సంవత్సర కాలంలో ఎన్నిసార్లైనా పరిమితులు లేకుండా ఈ సదుపాయాన్ని అందిస్తారని తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీమ్ ద్వారా జర్నలిస్టులకు ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ (%జు:ను%) తరహాలో నగదు రహితంగా వైద్య సేవలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీమ్ ద్వారా పొందే వైద్య సేవల విషయంలో ఎలాంటి ఆదాయ పరిమితులు లేవని, అదే విధంగా నిర్దేశిత చికిత్సలకు సంబంధించి ఉచిత అవుట్ పేషెంట్ సేవలు కూడా పొందవచ్చని ఆయన వివరించారు. ఈ పథకానికి డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీగా, అదే విధంగా సమాచార పౌర సంబంధాల శాఖ నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుందని ఆయన పేర్కొన్నారు. అక్రిడిటేషన్ కలిగి ఉన్న జర్నలిస్టులందరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని హిమాన్షు శుక్ల ఆ ప్రకటనలో కోరారు.

# ఉప్పాల హారిక పై దాడికి ప్రతిఫలం తప్పదు




**పెడన,మేజర్ న్యూస్ :** ఉప్పల హారిక మా ఇంటి బిడ్డ ఆమెపై కూటమి నాయకులు దాడికి పాల్పడితే చూస్తూ ఊరుకునేది లేదని దానికి తగ్గ ప్రతిఫలం తప్పకుండా ఉంటుందని వైసీపీ నాయకులు కూటమి నాయకులను హెచ్చరించారు. ఈ మేరకు హారిక ఇంటివద్ద ఆమెను పరామర్శించడానికి భారీ స్థాయిలో వైసిపి నాయకులు మాజీ మంత్రులు క్యూ కట్టారు. ఈ సందర్భంగా దేవినేని అవినాష్ మాట్లాడుతూకృష్ణా జిల్లా జడ్పీ చైర్ పర్సన్ ఉప్పాల హారికపై గుడివాడలో జరిగిన దాడిని తీవ్రంగా ఖండించామన్నారు. ఈరోజు రాష్ట్రంలో రాజ్యాంగం కాదు, రెడ్ బుక్ రాజ్యాంగమే నడుస్తోంది. భర్త ఉన్నా ఉన్నట్టుగా ఒక మహిళా నాయకురాలిని బూతులు తిట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఆయనతో పాటు పార్టీకి అండగా ఉన్న వారిపై ప్రభుత్వ మద్దతుతో ఎలాంటి తప్పు లేకున్నా కేసులు బనాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం, వైసీపీ నాయకుడు మొండితోక జగన్మోహన్ రావు మాట్లాడుతూ, విద్యాశాఖ మంత్రి లోకేష్ మా అమ్మగారిని దూషించిన వారిని వదలమని చెప్పారు. అలాంటి వారు, ఇప్పుడు జిల్లా జడ్పీ చైర్ పర్సన్, కృష్ణా జిల్లా ప్రథమ మహిళ అయిన హారికపై తమ పార్టీ కార్యకర్తలు దాడి చేయడం బాధాకరం. ఈ దాడిని హర్షిస్తారా కండిస్తారా స్పష్టత ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. మీరు చేసిన దాడికి తగిన ప్రతిఫలం ఉంటుంది అని హెచ్చరించారు. ఇక రాష్ట్ర హోం మంత్రి అనితపై మండిపడుతూ, ఒక మహిళా హోం మినిస్టర్ గా ఉన్నా రాష్ట్రంలో మహిళలపై దాడులు పెరుగుతున్నాయి. మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి పై విమర్శలు చేయాలనే ఉద్దేశంతో మీకు హోం మంత్రిత్వ పదవి ఇచ్చారా? మీరు పదవిలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్ర మహిళలకు చేసిన న్యాయం ఏమిటో ప్రజలకు చెప్పాలి అని అవినాష్ ప్రశ్నించారు. కూటమి నాయకులు గుర్తు పెట్టుకోండి హారిక మా ఇంటి బిడ్డ ఈ దాడికి తగిన ప్రతిఫలం తప్పకుండా ఉంటుంది అని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పట్టణ వైసిపి నాయకులు మాజీ ఎమ్మెల్యేలు మాజీ మంత్రులు తదితరులు ఉన్నారు.

## పదవికి రాజీనామా చేసి నిజాయతీని నిరూపించుకోవాలి



**నందిగామ, జులై 15, మేజర్ న్యూస్:** వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ వ్యాఖ్యలను తీవ్రంగాతెదేపా మునిసిపల్ కౌన్సిలర్లు ఖండించారు. కంచికచర్ల ఓసీ క్లబ్‌లో జులై 13, 2025న జరిగిన సమావేశంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ "తిరిగి అధికారంలోకి రాగానే టీడీపీ కార్యకర్తలను రప్ప రప్ప నరుకుతాం" అంటూ చేసిన అప్రజాస్వామిక వ్యాఖ్యలను మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణ కుమారి, తెదేపా కౌన్సిలర్లు తీవ్రంగా ఖండించారు. నందిగామ నియోజకవర్గంలో గత ఐదేళ్ల వైసీపీ పాలనలో అవినీతి సోదరులు అరాచకాలతో ప్రజలను ఇబ్బందులకు గురిచేసారు ఇప్పటికీ సిగ్గులేకుండా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారు, ప్రజలు ఓట్లతో బుద్ది చెప్పిన వైసిపి నాయకులకు సిగ్గురావడం లేదు, ప్రశాంతమైన వాతావరణం లో కూటమి పాలనలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా కొనసాగుతుండగా అది చూసి ఓర్వలేని వైసిపి నేతలు ఇటువంటి దిగజారుడు రాజకీయాలు చేస్తూ ప్రజలను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేస్తున్నారు. మా అధినేత "చంద్రబాబు, మా అధినాయకురాలు తంగిరాల సౌమ్య నేర్పిన సంస్కారమే మమ్మల్ని ఆపు తోంది. లేదంటే, వైసీపీ నేతల క్రూర రాజకీయాలకు ఎటువంటి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందో మీ విజ్ఞతకే వదిలేస్తున్నాము. అధికారం కోల్పోయిన తర్వాత కూడా వైసీపీ నాయకులు జగన్ రెడ్డి నేతృత్వంలో అసత్య ఆరోపణలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలతో రాష్ట్ర శాంతిని భగ్నం చేయడానికి ప్రయత్నిస్తున్నారని తెలియజేస్తూ ఇంకా జ్ఞానోదయం కాకుండా నోరు అదుపులో పెట్టుకోకపోతే, వైసీపీ నేతలు తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని మొండితోక సోదరులు వారి తీరు మార్చుకోకపోతే వచ్చిన దారినే మరల తిరుగు ప్రయాణానికి నియోజకవర్గ ప్రజలే ఏర్పాట్లు చేస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణ కుమారి, తెదేపా మునిసిపల్ కౌన్సిలర్లు, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.



## చాగంటిపాడులో ఇంటింటికి తిరిగిన పరిశీలకులు కోట వీరబాబు

**తోట్లవల్లూరు జులై 15 మేజర్ న్యూస్:** మండల పరిధిలోని చాగంటిపాడు గ్రామంలో జరిగిన సుపరిపాలన – తొలి అడుగు కార్యక్రమంలో పామర్రు నియోజకవర్గ పరిశీలకులు, పశ్చిమ కృష్ణా సాగర్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కోట వీరబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి చాగంటిపాడు గ్రామం లోని ఇంటింటికి తిరిగి గత ఏడాదికాలంగా ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అనంతరం ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమై ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త విజయవంతం అయ్యేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం అందిస్తున్న అన్ని సంక్షేమ పథకాలతో పాటు గ్రామాల్లో చేసిన అభివృద్ధిని కూడా వివరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వీరపనేని శివరామప్రసాద్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తిమ్మా రెడ్డి, కళ్ళేం వంశీకృష్ణారెడ్డి, శంకర్ రెడ్డి, మట్టా అమృత బాబు, వీరంకి వరహాలరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అగ్ని ప్రమాద నిరోధక అవగాహన కార్యక్రమం

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు అగ్ని ప్రమాదాలను నిరోధించడానికి ఎంజీ రోడ్ లో ఉన్న కంకటాల, క్లాత్ షో రూమ్, క్లాత్ షో రూమ్ ను ఆకస్మిక తనిఖీ చేసారు వి యం సి సిబ్బంది. ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన నిరోధక చర్యలు, అగ్ని ప్రమాద నిరోధక పరికరాలను ఉపయోగించు విధానము, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మంటలను ఎలా ఆర్పాలి, ఎటువంటి పరికరాలను ఉపయోగించాలి, ఫైర్ స్ప్రింక్లర్స్, స్మోక్ డిటెక్టర్స్, ఎక్కడెక్కడ అమర్చాలి, వాటి వలన స్మోక్ అలారం ఎలా వస్తుంది, అగ్ని ప్రమాదం జరగకుండా కాంప్లెక్స్ చుట్టూ ఫైర్ సేఫ్టీ మెజర్స్ ఏమేం ఉండాలి వంటి విషయాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మల్యాద్రి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏసీ సర్వీసింగ్ చేసిన కొంతసేపటికి అగ్నిప్రమాదం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** స్థానిక స్టేట్ బ్యాంక్ రోడ్ లోని ఏ1 మార్ట్ పై నాలుగవ అంతస్తులో అకస్మాత్తుగా మంటలు చెలరేగి పొగలు కమ్ముకోవడంతో. పరిసర ప్రాంత ప్రజలు తీవ్ర భయాందోళన గురయ్యారు. మంగళవారం ఉదయం ఏసీ కంప్రెసర్ నుంచి మంటలు వ్యాపించగా అందులో అద్దెకు ఉంటున్న ఇండియన్ బ్యాంక్ మేనేజర్ రవితేజ కుటుంబ సభ్యులు నిద్రిస్తున్న ఇద్దరు చిన్నారులతో బయటకు వచ్చి ప్రాణాలు రక్షించుకున్నారు. సేకరించిన వివరాల మేరకు మంగళవారం అవనిగడ్డ ఐదవ వార్డులోని ఎం బి కె టవర్స్ పైఅంతస్తులోని ఏసీ కంప్రెసర్ డికంపోజ్ అవుతుందని ఏసీ మెకానిక్ ని పిలిచి సర్వీసింగ్ చేయించిన కొద్ది గంటల వ్యవధిలోనే బెడ్ రూమ్ లోని ఏసి నుండి మంటలు వ్యాపించి డబల్ బెడ్ రూమ్ అందులోని ఫర్నిచర్ తో సహా పలు ఖరీదైన ఆభరణాలు పూర్తిగా కాలి బూడిదయ్యాయి, అవనిగడ్డ రేపల్లె ఫైర్ సిబ్బంది సకాలంలో స్పందించి రెస్క్యూ ఆపరేషన్ సమర్థవంతంగా నిర్వహించడంతో ఎటువంటి ప్రాణ నష్టం లేకుండా ఆస్తి నష్టంతో మంటలు అదుపులోకి వచ్చాయి. సుమారు మూడు గంటల రెస్క్యూ ఆపరేషన్ అనంతరం స్థానికులు అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనలో అవనిగడ్డ ఇండియన్ బ్యాంక్ మేనేజర్ కుటుంబం కట్టుబట్టలతో ప్రాణాలు నిలబెట్టుకున్నారు. విలువైన బంగారు వెండి ఆభరణాలు నగదు ఫర్నీచర్ అగ్‌అని కి ఆహుతి కాగా రూ. 9.50 లక్షలు నష్టం జరిగి ఉండొచ్చని అగ్నిమాపక అధికారి ఎన్ సుధాకర్ తెలిపారు.

## నిరుపేదలను లక్షాధికారులు చేయడమే లక్ష్యం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** పేద ప్రజలను లక్షాధికారులు చేయడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం అని మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని దక్షిణ చిరువోలు లంక గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని గడిచిన సంవత్సరం కాలంలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డీసీ చైర్మన్ బచ్చు రఘునాథ్ ప్రసాద్, గుడివాక శివరావు అడపా వెంకటేశ్వరరావు, అవనిగడ్డ ప్రకాశం,తుంగల సుధా,మండలి వెంకటేశ్వరరావు గ్రామ ప్రజలు కొక్కిలిగడ్డ లక్ష్మణరావు, బచ్చు మురళి,సనక దేవాలారాజు,గోశాల బాలకోటేశ్వరావు, బచ్చు నాగేశ్వరావు, శ్రీనివాసరావు,కొక్కిలిగడ్డ సత్యనారాయణ, కమ్మిలి వెంకటేశ్వరావు,సనక రాంబాబు,సనక సాయిబాబు, గోపాలరావు, అవనిగడ్డ యలవర్తి చిన్న, విశ్వనాథుని మురళి, అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, రామదాసు దాసినేని శ్రీనివాసరావు, బడే సుబ్బారావు లింగం బాబురావు మొగల్ మురాద్ బేగ్, మలిశెట్టి సత్యనారాయణ, దేగల రాఘవ,మండలి శేషు, చేన్ను రాంబాబు హరిబాబు, నారేపాలెం శ్రీరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# రప్ప రప్ప నరుకుతానని మాట్లాడినట్లు అసత్య ప్రచారం



**నందిగామ, జులై 15, మేజర్ న్యూస్:** రప్ప రప్ప అనే సినిమా డైలాగును వాడితే కూటమి నాయకులు రప్ప రప్ప నరుకుతానని మాట్లాడినట్లు అసత్య ప్రచారాన్ని నాకు ఆపాదిస్తూ.అని ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ మంగళవారం నాడుప్రెస్ నోట్ ద్వారా తెలియజేశారు. కంచికచర్ల ఓనీ క్లబ్‌లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నేను ప్రధానంగా రెండు విషయాలను మాట్లాడడం జరిగిందన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసిన హామీల వివరాలను కూటమి అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంగా నందిగామ నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి ఏ విధంగా వేధిస్తున్నారు అనే విషయాలపై ప్రధానంగా మాట్లాడడం జరిగింది.ఈ క్రమంలోనే రప్ప రప్ప అనే సినిమా డైలాగును నేను వాడడం జరిగింది. అయితే నేను రప్ప రప్ప అనే సినిమా డైలాగును వాడితే కూటమి నాయకులు మాత్రం రప్ప రప్ప నరుకుతానని మాట్లాడినట్లు అసత్య ప్రచారాన్ని నాకు ఆపాదిస్తూ నందిగామ నియోజకవర్గంలోని నందిగామ, కంచికచర్ల, చందర్లపాడు. వరులపాడు, పోలీస్ స్టేషన్లలో పలు సెక్షన్ల కింద నాపై కేసులు నమోదు చేయించినందుకు కూటమి నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.శాసనమండలి సభ్యునిగా, ప్రతిపక్ష పార్టీ నాయకునిగా అధికార పార్టీ చేస్తున్న అన్యాయాలు, అక్రమాలు, అవినీతి, హామీలు విస్మరించడం, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజల పక్షాన నిలిచి ప్రశ్నించడం మా బాధ్యత. ప్రతిపక్ష నాయకులు ఏవైనా మాట్లాడొచ్చు.. ఏ విమర్శలు అయినా చేయొచ్చు..ప్రతిపక్ష నాయకులు చేసే విమర్శలను నిరూపించుకోవాల్సిన బాధ్యత అధికార పార్టీ నాయకులపై ఉందని అన్నారు.


# కేశినేని ఫౌండేషన్ ద్వారా గ్రామాల అభివృద్ధి





**ఎ.కొండూరు జులై 15, మేజర్ న్యూస్ :** కేశినేని ఫౌండేషన్ ద్వారా గ్రామాలు అభివృద్ధి చెందుతాయని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని చీమలపాడు గ్రామం లో వికసిత్ పంచాయత్, వికసిత్ గ్రామాలకు సంబంధించిన కరపత్రాలను టిడిపి నాయకులు ఇంటింటికి తిరుగుతూ పంచిపెట్టారు.విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని ) సహకారంతోఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ శా పర్వేక్షణలో ఎన్ ఐ ఆర్ డి టీమ్ కోఆర్డినేటర్ సొంగ సంజయ్ వర్మ ఆదే శాలతో చీమలపాడు టీడీపీ గ్రామ పార్టీ పెద్దల సహకారంతో డోర్ క్యాంపి యన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేశినేని ఫౌండేషన్ ద్వారా చేసిన సేవా కార్యక్రమాలు గురించి వివరించారు. అందులో భాగంగా గ్రామంలో ఉన్న నిరుద్యోగ యువతను, ఉద్యోగ అవకాశాలు కల్పనకు ఎన్నో రకాలుగా ఉపాధి అవకాశాలు కల్పించుటానికి ఎ.కొండూరు మండలంలో కామన్ ఫెసిలిటీ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ శిక్షణ కేంద్రంలో స్త్రీలకు టైలరింగ్, బ్యూటీషన్, ఎంబ్రాయిడింగ్, కొవ్వొత్తుల తయారీ, ఇస్తరాకుల తయారీ, యువతకు కార్ డ్రైవింగ్,సెల్ ఫోన్ రిపేరింగ్, రిఫ్రిజిరేటర్ మెకానిక్, బైక్ మెకానిక్, సోలార్ మెకానిక్, ఫోటోగ్రఫీ, ఫాస్ట్ ఫుడ్ సెంటర్, సాఫ్టేర్ కోచింగ్ కు శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) కేశినేని ఫౌండేషన్ ద్వారా తన సొంత నిధులతో శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షుడు కొండపాటి సుబ్బారావు, మండల బీసీ నాయకులు బెజవాడ శంకర్, మాజీ సర్పంచ్ మోర్ల తిరుపతి రావు, న్యాయంపల్లి రామకృష్ణ, తిరువూరు ఏఎంసి డైరెక్టర్ షేక్ కరీముల్లా, భూక్యా బద్దు, పంబా గిరిబాబు, షేక్ ఆదం షఫీ, షేక్ సుభాని, షేక్ బాజీ, సింహాద్రి సత్యనారాయణ, సుబ్బారావు, పంచాయతీ ఛాంపియన్ మేకల రామారావు (జాన్), షేక్ తాజుద్దీన్ పాల్గొన్నారు.

## 'సుపరిపాలనలో తొలి అడుగు' ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము





**నందివాడ,మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన నందివాడ గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచారాన్ని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మంగళవారం సాయంత్రం నిర్వహించారు. ముందుగా గ్రామంలోని స్వర్గీయ అన్న ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే రాము నివాళులర్పించారు.గ్రామంలో వీధి వీధికి వెళ్లిన ఎమ్మెల్యే రాముకు స్థానిక ప్రజలు ఆత్మీయ స్వాగతం పలికారు. ఇంటింటికి వెళుతూ ప్రజలను ఆత్మీయంగా పలకరిస్తూ.... ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించిన ఎమ్మెల్యే రాము కరపత్రాలను అందజేశారు. ఇరు గ్రామాల్లో ఎమ్మెల్యే రాము పర్యటిస్తున్నంత సేపు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు ఆయన వెంట నడుస్తూ



ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఏడాది కూటమి పాలనలో గుడివాడ నియోజకవర్గంలోని గ్రామాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించినట్లు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. రాబోవు రోజుల్లో గుడివాడ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు సాధించుకోస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, టిడిపి నాయకులు చేకూరు జగన్ మోహన్రావు, ఆరేకపూడి రామశాస్త్రులు, యార్లగడ్డ రవిబాబు, ప్రభాకర్ రెడ్డి, కోదండ రామయ్య, మురళి, ఉప్పల వెంకటేశ్వరరావు, సింగరాల రాధాకృష్ణ, ప్రదీప్, వేపంపట్ల దిలీప్, గద్దే సురేష్, సాల్మన్ రాజ్, రాజేష్, సింగవరపు ప్రభాకర్, కమలయ్య, తోట వెంకటేశ్వరరావు, అంజిరెడ్డి, మసిముక్కు వేణు.... నందివాడ గ్రామ నాయకులు చిత్రపోయిన సీతయ్య, దారం శ్రీనివాసరావు, నేరసు నాగరాజు, నంబూరి రాకేష్, కొల్లు రమ్య, ఏడుకొండలు, మల్లిబోయిన అశోక్, తాడికొండ శ్రీను, పియ్యాల నాగయ్య, మందపాటి నాగరాజు, యాదయ్య, రామనాయుడు, వీర్ల లోకేష్, కిరణ్ కుమార్ పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, టిడిపి శ్రేణులు, తదితరులు ఎమ్మెల్యే రాము వెంట ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు

## ఎ. కొండూరు కానిస్టేబుల్ ఆత్మహత్యాయత్నం



**ఎ.కొండూరు జులై 15, మేజర్ న్యూస్ :** ఎ.కొండూరు పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న కె. కాంతారావు మంగళవారం గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు ఎస్ఐ చల్లా కృష్ణ తెలిపారు. ఎస్ ఐ తెలిపిన వివరాల ప్రకారం కానిస్టేబుల్ కాంతారావు తిరువూరుకు చెందిన న్యాయవాది మేకల రవి దగ్గర డబ్బులు తీసుకున్నాడని, అప్పుగా తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వటం లేదని న్యాయవాది కోర్టు ద్వారా నోటీసు ఇప్పించటంతో తీవ్ర మనస్థాపానికి గురైన కాంతారావు గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు ఎస్ఐ తెలిపారు.అపస్మారక స్థితిలో ఉన్న కానిస్టేబుల్ కాంతారావును తిరువూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి తరలించి మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ ఐ చల్లా కృష్ణ తెలిపారు.

## దివ్యాంగునకు ఎలక్ట్రికల్ ట్రై సైకిల్ అందించిన ఎమ్మెల్యే



**పామర్రు జులై 15 మేజర్ న్యూస్:** ప్రజల కనీస అవసరాలు తీర్చడంలో కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. పామర్రు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం మొవ్వ మండలం కాజ గ్రామానికి చెందిన దివ్యాంగునకు బ్యాటరీ చార్జింగ్ ట్రై సైకిల్ ను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీస అవసరాలు కలిగిన వారికి ఉపకరణాలు అందించడంలో ఎంతో సంతృప్తి ఉంటుందని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ప్రత్యేక అవసరాలు కలిగిన వారికి ఉపకరణాలను పంపిణీ చేస్తోందని దానిలో భాగంగానే కాజ గ్రామానికి చెందిన చిలుమూరి విజయబాబుకు ఈ ట్రైసైకిల్ ను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మొవ్వ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లింగమనేని రామలింగేశ్వరరావు, పార్టీ నాయకులు యార్లగడ్డ శ్రీనివాసరావు, చాట్ల రమేష్, కొక్కిలిగడ్డ బ్రూస్ లీ, నాగేంద్రం, కలపాల యెహోన్, జువ్వనపూడి శ్యామ్ పాల్గొన్నారు.

## మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల వంట వార్పు నిరసన

**నందిగామ, జులై 15, మేజర్ న్యూస్:** మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు వంట వార్పు కార్యక్రమం చేపట్టారు. మున్సిపల్ కార్యాలయం వద్ద నందిగామ మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు మూడోరోజు సమ్మె నిర్వహించారు.ఈ సందర్భంగా సి ఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె. గోపాల్, ఈ కార్యక్రమానికి కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు మద్దతు తెలియజేసి మాట్లాడుతూ ఇంజనీరింగ్ కార్మికులకు జీవో నెంబర్ 36 ప్రకారం వేతనాలు చెల్లించాలి.ఇంజనీరింగ్ కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలి.కార్మికులందరికీ ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి.ప్రభుత్వం తక్షణమే కార్మిక సంఘం నాయకులను పిలిచి చర్చల జరిపి సమస్యలు పరిష్కరించాలి.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కర్రి వెంకటేశ్వరావు, మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగ నాయకులు పరిమి రవి, తానూరి శ్రావణ్ కుమార్, దారెల్లి అశోక్ కుమార్, కండెల శ్రీను, మార్కపూడి దాసు, బ్రహ్మం, తమ్మవరపు బాల్, అనంద్,కుక్కమూడి ప్రమీల, కే బేబీ, తదితరులు పాల్గొన్నారు..

## ప్రతిరోజు ఇంటి వద్దనే వ్యర్థాల సేకరణ జరగాలి

**విజయవాడ మేజర్ న్యూస్:** ఇంటి వద్దనే వ్యర్థ సేకరణ కచ్చితంగా జరగాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం అన్నారు. మంగళవారం ఉదయం తన పర్యటనలో భాగంగా బందర్ రోడ్, రామవరప్పాడు రింగ్, కరెన్సీ నగర్, మెయిన్ రోడ్, హై టెన్షన్ లైన్ రోడ్, గురునానక్ కాలనీ, పటమట, పంట కాలువ రోడ్డు, రైతుబజార్, హై స్కూల్ రోడ్ ప్రాంతాలని పర్యటించి క్షేత్రస్థాయిలో పారిశుధ్య నిర్వహణ పరిశీలించారు. నగరంలోని వార్డులన్నీ పరిశుభ్రంగా ఉంచాలని అందుకు అవసరం అయితే కాంట్రాక్ట్ ద్వారా వార్డుకు కనీసం పదిమందినైనా తీసుకొని పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని, ప్రతి రోజు నగరపాలక సంస్థ వారి 60 ట్రాక్టర్లు, 140 క్లాప్ ఆటోలు, 15 ప్రైమరీ ఆటోలతో ఇంటింటి వ్యర్థ సేకరణ జరుగుతూ ఉండాలని, ప్రజలకు పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తనివ్వకూడదని, ప్రతి వార్డ్ పరిశుభ్రంగా ఉండాలని దానికి సానిటరీ ఇన్స్పెక్టర్ బాధ్యత వహించాలని, పెద్దవార్డులకు అవసరమైతే అధికంగా వర్కర్లను తీసుకొని నగరంని పరిశుభ్రంగా ఉంచాలని అధికారులు నిత్యం ఫీల్డ్ లోనే ఉంటూ పర్యవేక్షిస్తుండాలని అధికారులను ఆదేశించారు.

# జగన్మాతకు సారె సమర్పించిన జానకి లక్ష్మీ







**ఇంద్రకీలాద్రి, మేజర్ న్యూస్ :** శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రిపై జగన్మాత దుర్గమ్మకు ఆషాఢమాసోత్సవాలలో భాగంగా టిడిపి పశ్చిమ నియోజకవర్గ తెలుగు మహిళా విభాగం సభ్యులతో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) సతీమణి కేశినేని జానకి లక్ష్మి మంగళవారం సంప్రదాయ పద్ధతిలో సారెను సమర్పించారు. పశ్చిమ నియోజకవర్గంలోని ఎంపీ కేశినేని శివనాథ్ క్యాంపు కార్యాలయం నుంచి వెస్ట్ నియోజకవర్గ తెలుగు మహిళ కమిటీ ఆధ్వర్యంలో 300 మంది మహిళలతో కలిసి కేశినేని జానకి లక్ష్మీ ఊరేగింపుగా అమ్మవారి సారెతో బయులుదేరారు. పంజా సెంటర్ నుంచి బ్రాహ్మణ వీధి మీదుగా అమ్మ వారి ఆలయం వరకు ఈ ఊరేగింపు సాగింది. వీరికి ఆలయ మర్యాదలతో ఆలయ అధికారులు స్వాగతం పలికి అమ్మవారి దర్శనం చేయించారు. తాము తీసుకువచ్చిన పసుపు, కుంకుమ, పూలు, పండ్లు, పట్టు వస్త్రాలు, మిఠాయిలు, చలిమిడి అమ్మవారికి సమర్పించి కేశినేని జానకి లక్ష్మీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వచన మండపంలో వేద పండితులు జానకి లక్ష్మీ ను ఆశీర్వదించి అమ్మ వారి ప్రసాదాన్ని, చిత్రపటాన్ని అందజేశారు. ఆ తర్వాత ఆరోవ అంతస్తులోని మల్లికార్జున మహా మండపంలో సారెను మూల విరాట్‌కు చూపించి, అర్చకులకు అందజేశారు. పూజానంతరం తనతో వచ్చిన మహిళా భక్తులకి కేశినేని జానకి లక్ష్మీ చలిమిడి ప్రసాదంగా అందజేశారు. ఈ సందర్భంగా కేశినేని జానకి లక్ష్మీ మాట్లాడుతూ ప్రతి ఏడాది లానే ఈ ఏడాది కూడా తెలుగు మహిళ సభ్యులతో కలిసి అమ్మవారికి సారె సమర్పించటం ఆనందందగా వుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రజలు అందరూ సంతోషంగా ఉన్నారన్నారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరికి ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో తెలుగు మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా, పశ్చిమ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సుఖాసి సరిత, వాయిద్య కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు షేక్ మీరాభి, అంగన్ వాడీ రాష్ట్ర అధ్యక్షురాలు అచంట సునీత, ఎన్టీఆర్ జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషారాణి, ఎన్టీఆర్ జిల్లా సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ మాధవి, స్టేట్ అంగన్ వాడీ కో-ఆర్డినేటర్ మాధవి, టిడిపి సీనియర్ మహిళ నాయకురాలు బంకా నాగమణి, టిడిపి 35వ డివిజన్ అధ్యక్షురాలు బుదాల నందకుమారి, 50వ డివిజన్ అధ్యక్షురాలు కొప్పుల అరుణలతో పాటు తెలుగు మహిళ సభ్యులు పాల్గొన్నారు.

## ఈ నెల 18న కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళా



**విజయవాడ మేజర్ న్యూస్ :** కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఈ నెల 18వ తేదీ నిర్వహించనున్న జాబ్ మేళాకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు.ఈ జాబ్ మేళాకు సంబంధించిన సమగ్ర సమాచార పోస్టర్లను విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మంగళవారం గురునాక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ విజయవాడ, మొగల్రాజపురంలోని పి.బి. సిద్ధార్థ కాలేజీ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ ప్రాంగణంలో ఈ నెల 18వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జాబ్ మేళా జరుగుతుందని తెలిపారు. జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకునేలా వివిధ మార్గాల ద్వారా సమాచారాన్ని చేరవేస్తున్నట్లు వెల్లడించారు. యువతకు సుస్థిర ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు ముందుగా ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్ లింకు http://naipunyam.ap.gov.in/user-registrationలో నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.ఎస్ఎస్‌సీ, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, ఏదైనా డిగ్రీ, బీటెక్, పీజీ పూర్తిచేసిన అర్హత ఉన్నవారికి వివిధ కంపెనీలు ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ వివరించారు. జాబ్ మేళాను సద్వినియోగం చేసుకునేందుకు ఎలాంటి రుసుం చెల్లించాల్సిన అవసరం లేదని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు, విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు షేక్ నాగుర్, టి.ఎన్.ఎస్.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.చరణ్ సాయి యాదవ్, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, టిడిపి రాష్ట్ర నాయకులు మాదిగాని గురునాథం లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్దాలు గడిచిన నిస్వార్థ నాయకులకు మంచి గుర్తింపు






**కంచికచర్ల జూలై 15 మేజర్ న్యూస్ :** నిస్వార్థంగా ప్రజా సేవ చేసిన మహనీయులు దశాబ్దాలు గడిచినా ప్రజల గుండెల్లో చిరస్మరణీయులుగా నిలిచిపోతారని విజ్ఞాన్ విద్యాసంస్థల అధినేత, కంచికచర్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గంగిరెడ్డి రంగారావు పేర్కొన్నారు. కంచికచర్ల మాజీ సర్పంచ్, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ మాజీ చైర్మన్ దివంగత వేమా నరసింహారావు 94 వ జయంతి వేడుకలు మంగళవారం కంచికచర్ల నెహ్రూ సెంటర్లో పట్టణ ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వేమా నరసింహారావు విగ్రహానికి గంగిరెడ్డి రంగారావు తో పాటు పట్టణ ప్రముఖులు పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గంగిరెడ్డి తదితరులు మాట్లాడుతూ నిస్వార్థంగా ప్రజాసేవకు అంకితమై ప్రజలు బాగోగులు చూసుకొని వారి శ్రేయసుకు పాటుపడిన నాయకులు ప్రజల గుండెల్లో చిరకాలం నిలిచిపోతారన్నారు. వేమా నరసింహారావు చేసిన సేవలు త్యాగాలు భావితరాలకు మార్గదర్శకంగా నిలిచిపోయాయ నుటలో సందేహం లేదు. గ్రామాభివృద్ధికి ఆయన ఎనలేని కృషి చేశారన్నారు. ఆయన హయాంలో కంచికచర్ల పట్టణం ఎంతో సుభిక్షంగా అభివృద్ధి చెందిందన్నారు. ఆయన చూపిన బాట మనందరికీ మార్గదర్శకం అన్నారు. ఈ కార్యక్రమంలో వేమా శివకోటి, దేవిరెడ్డి శ్రీనివాసరావు 324, పొన్నపూల శ్రీనివాసరావు, ఆకుల రామారావు, చాప సత్యనారాయణ బచ్చు వెంకటేశ్వరరావు, మెకానిక్ శ్రీను మంగినేని వెంకట్రామయ్య, శ్రీనివాసరావు,, దాదే బుచ్చిబాబు, మంగినేని బుడ్డయ్య, దేవి రెడ్డి లక్ష్మీ నారాయణ మండల చంటి సూదుల నారాయణ, బొక్కిసం నాగభూషణం, రెడ్డి తదితరులు వేమన నరసింహారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నెహ్రు సెంటర్లో మాజీ సర్పంచ్ కాలవ సీతారామయ్య విగ్రహానికి కూడా పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



## ఈ నెల 18న విజయవాడలో మెగా జాబ్ మేళా

### యువతీయువకులు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే ఉద్దేశంతో ఈ నెల 18వ తేదీన విజయవాడ మొగల్రాజపురంలోని పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. మంగళవారం కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి జాబ్ మేళా కేలండర్‌తో పాటు మెగా జాబ్ మేళా పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాబ్ మేళాలో ఎఫ్టానిక్స్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, సాండ్ స్పేస్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, విక్టర్ ఇండియన్ టెక్నికల్ సపోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్, ముత్తూట్ మైక్రోఫిన్ లిమిటెడ్, జస్ట్ డయల్ లిమిటెడ్,హెటిరో ల్యాబ్స్ లిమిటెడ్, యాక్సిస్ బ్యాంక్, జోయలుక్కాస్ ఇండియా లిమిటెడ్, ఆర్.ఆర్ ట్రేడర్స్ అండ్ మ్యాను ఫ్యాక్చరర్స్, బ్లూ డార్ట్ ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్, జ్యోతి ఫెసిలిటీ మేనేజ్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్, శ్రీ బాలాజీ గ్లోబల్ ఇన్సూరెన్స్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్, శ్రీ లక్ష్మీ సాయి ఇంటర్నేషనల్ డెంటల్ కేర్, ముత్తూట్ మినీ ఫైనాన్సియర్స్ లిమిటెడ్, ఫాక్స్ కాన్, ఇన్నోసోర్స్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, కూరాకు ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, ఎస్.వి గ్లోబల్ సొల్యూషన్స్, ముక్కు ఫైనాన్షియల్ కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్, ఇసుజు మోటార్స్ లిమిటెడ్ వంటి సుమారు 25 కంపెనీలు పాల్గొంటాయని తెలిపారు. ఉద్యోగాలకు పదో తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, బీటెక్, బీఫార్మసీ, పీజీ పూర్తిచేసిన 18 నుండి 35 సంవత్సరాల లోపు యువత అర్హులని, ఎంపిక అయిన వారికి మంచి వేతనంతోపాటు ఇతర సౌకర్యాలు ఉంటాయన్నారు. అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం ద్వారా ఉద్యోగాలకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఆసక్తి, తగిన అర్హతలు గల అభ్యర్థులు ముందుగా https://naipunyam.ap.gov.in/user-registration లింక్ ద్వారా తప్పనిసరిగా తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ కావడంతోపాటు, మెగా జాబ్ మేళాకు రెజ్యూమె లేదా బయోడేటా, ఆధార్, ఆధార్‌కు లింక్ అయిన ఫోన్ నంబర్, పీఏఎన్, సర్టిఫికెట్ల జిరాక్సు కాపీలతో రావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9959984226, 9347779032 నంబర్లను సంప్రదించవచ్చని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు, డీఆర్‌డీఏ పీడీ కేఎన్‌వీ నాంచారరావు, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో పోటెత్తిన సుబ్రహ్మణ్యేశ్వరుని ఆలయం...



**మోపిదేవి మేజర్ న్యూస్:** మోపి దేవిలోని శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవాలయం భక్తులతో పోటెత్తింది మంగ ళవారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న నేపథ్యంలో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు స్వామి వారి దర్శనానికి విచ్చేశారు నాగవల్లి వృక్షం వద్ద ముడుపులు కట్టి మొక్కుబడులు చెల్లించుకున్నారు. భక్తులకు అవసరమైన ఏర్పాట్లను ఆలయ ఈవో శ్రీరామ వరప్రసాదరావు పర్యవేక్షించారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్య నందు చందర్లపాడు, ఇబ్రహీంపట్నం, ఏ.కొండూరు, మైలవరం, విసన్నపేట, గంపలగూడెం మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.
ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999